సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 08, డిసెంబర్ 2023 పేజీలు - 8

# సిఎంఆర్ డెలివరీ పూర్తి చేసి ఎఫ్‌సిఐకి వెంటనే అప్పగించాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస్



నల్లగొండ జిల్లా బ్యూరో

ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ ప్రకారం సిఎంఆర్ డెలివరీ పూర్తి చేసి ఎఫ్.సి.ఐకి వెంటనే అప్పగించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ)జె. శ్రీనివాస్ కోరారు. గురువారం అదనపు కలెక్టర్

మిగతా 2లో

# మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

## సీఎంతో సహా తొమ్మిది మంది మంత్రుల ప్రమాణ స్వీకారం

### కోమటిరెడ్డి పేరెత్తగానే హోరెత్తిన సభ

నల్లగొండ జిల్లా బ్యూరో

తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి గురువారం ఎల్బీ స్టేడియంలో మధ్యాహ్నం 1.04 గంటలకు అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారం చేశారు. సీఎం తో పాటు పదకొండు మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు.ప్రమాణ స్వీకారానికి ముందు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేరెత్తగానే ఎల్బీ స్టేడియం సభ కార్యకర్తల హర్షధ్వానాలతో హోరెత్తింది.రైతు కుటుంబ నేపద్యం, సీనియర్ నేతగా ఎదిగి కోమటిరెడ్డి 5 సార్లు అసెంబ్లీ కి ఎన్నికయ్యారు.వైఎస్ఆర్, రోషయ్య మంత్రి వర్గంలో ఐటి, యువజన సర్వీసుల శాఖా, సమాచార మౌళిక వసతులు ఓడరేవుల శాఖా మంత్రిగా పనిచేశారు.2011 తెలంగాణ ఉద్యమ సమయంలో తన మంత్రి పదవికి రాజీనామ చేశారు.2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మొదటిసారి ఓడిపోయారు.ఆ వెంటనే 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి బిఆర్ఎస్ పార్టీకి చెందిన బూర నర్సయ్య గౌడ్ పై విజయం సాధించారు. విద్యార్థినాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి స్క్రీనింగ్ కమిటీలో తెలంగాణ కాంగ్రెస్ స్టార్ క్యాంపెనర్ గా పనిచేశారు. ఐతే ఒక దశలో ముఖ్యమంత్రి కావాలని ప్రయత్నం కూడా చేశారు. కానీ రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవి వరించింది. రేవంత్ రెడ్డి మంత్రి వర్గంలో కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం దక్కింది. నల్లగొండ ఉమ్మడి జిల్లాకు హుజూర్‌నగర్ కు చెందిన సీనియర్ నేత నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి, భట్టీ విక్రమార్క(డిప్యూటీ



సీఎం), దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు గవర్నర్ తమిళసై వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆల్ ఇండియా కూటమి చైర్ పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత, ఎంపి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే తోపాటు సీఎంలు, మాజీ సీఎం లు, కాంగ్రెస్ అగ్రనేతలు పలువురు ఎంఎల్ఎలు, ఎంపీలు పాల్గొన్నారు.ఏదేమైనప్పటికి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

# శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రేవంత్ రెడ్డిని సెక్రటరియేట్‌లో కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



# కృషి ఐ.టి.ఐలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కృషి ఐ.టి.ఐ కళాశాల, టెక్స్ అకాడమీ సహకారంతో కృషి ఐటిఐ క్యాంపస్‌లో ఒక రోజు ప్లేస్ మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది. దాదాపు 90 మంది విద్యార్థులు ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు హాజరయ్యారు, విద్యార్థులు నియామకాల కోసం తమ పేరును నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా

మిగతా 2లో



## సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా

# విరాళాల సేకరణ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



నల్లగొండ జిల్లా బ్యూరో

సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా యుద్ధంలో గాయపడిన లేదా వీరమరణం పొందిన వారి సహాయార్ధము సహాయం చేయుటకు పతాక దినోత్సవ నిధికి విరాళాల సేకరణను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ జెండా ఊపి ప్రారంభించారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో ఎన్.సి.సి. స్కౌట్స్, మాజీ సైనికులు, ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది జిల్లా కలెక్టర్ కు ఫ్లాగ్ డే స్టిక్కర్ అందించి కలెక్టర్ నుండి నుండి సాయుధ దళాల పతాక నిధికి విరాళాలు సేకరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డి.ఎస్.పి.శ్రీధర్ రెడ్డి, ఇతర అధికారులకు, వాణిజ్య సంస్థల విరాళాలు సేకరించారు. ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి (ఎఫ్ఎసి) మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ దేశమంతటా డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. మొదటి ప్రపంచ యుద్ధము ముగిసిన నాటి నుండి యుద్ధంలో గాయపడిన లేదా వీరమరణం పొందిన వారి సహాయార్ధము ఆర్థికంగా

మిగతా 2లో

# తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

## సీఎం రేవంత్ క్యాబినెట్‌లో రాష్ట్రమంత్రిగా ఉత్తమ్

## తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లో ఉత్తమ్‌కు ప్రత్యేక స్థానం

## రాష్ట్రంలోనే హుజూర్‌నగర్‌కు ప్రత్యేక స్థానం

## ముందే చెప్పిన సూర్య పత్రిక...



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ : సీఎం రేవంత్ క్యాబినెట్ లోకి రాష్ట్రమంత్రిగా నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డికి చోటు లభించింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీఫ్ చేసి ఏకంగా 64 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. గురువారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగిన సీఎం, మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో హుజూర్‌నగర్ అసెంబ్లీ-89 నుంచి ఎన్నికైన నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని రాష్ట్ర మంత్రిగా గవర్నర్ తమిళసై సౌందర రాజన్ ప్రమాణ స్వీకారం చేయించారు. గతంలో నియోజకవర్గాల పునర్విభజన భాగంలో మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం నుండి హుజూర్‌నగర్ విభజించి హుజూర్‌నగర్-89 అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేశారు. ఆనాటి హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి నేటివరకు వరుసగా విజయాలు సాధించారు. 2014 ఎన్నికల తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్‌నగర్ లో గెలిస్తే, ఆయన భార్య ఉత్తమ్ పద్మావతి కోదాడ నుంచి గెలిచారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి 2014 లో రాష్ట్రపతి పాలన వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి కేబినెట్ లో ఉన్నారు. రాజకీయాలలోకి రావడానికి ముందు ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్రపతి భవన్ లో భాద్యతలు నిర్వహించారు. గతంలో ఆయన కోదాడ నుంచి రెండు సార్లు, హుజూర్‌నగర్ నుంచి వరుసగా మూడోసారి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచారు. 2018లో ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ గెలుపొందడంతో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. దీంతో 2019లో ఉప ఎన్నిక వచ్చింది. ప్రస్తుతం నల్లగొండ ఎంపీగా కొనసాగుతూ ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ 2023 ఎన్నికల లో హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం పోటీ చేసి హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొంది కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

# అంబులెన్స్‌లో మగ బిడ్డకు జన్మనిచ్చిన మహిళ



మోత్కూర్, మేజర్‌న్యూస్ : పురిటి నొప్పులు మొదలైన ఓ మహిళను 108 అంబులెన్స్‌లో నల్లగొండలోని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మగ బిడ్డకు జన్మనిచ్చిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పి.విజయలక్ష్మి అనే మహిళ రెండో కాన్పు కొరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లగా పురిటి నొప్పులు మొద లు కావడంతో 108 అంబులెన్స్‌లో నల్లగొండ ఆరోగ్య కేంద్రానికి వెళ్లుండగా మార్గ మధ్యలో నార్కట్‌పల్లి చేరుకోగానే పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో స్థానిక ఆశ వర్కర్ బైరు అనిత సహకారంతో అంబులెన్స్‌లో పండంటి మగ శిశువు(బాబు)కి జన్మనిచ్చింది. మెరుగైన వైద్య చికిత్స కొరకై నల్లగొండ లోని మాతా శిశు కేంద్రానికి తరలించారు. ఆశావర్కర్ సహకారంతో ఈ.ఎం.టి.శశికిరణ్, పైలెట్ లాధినేని సోమేశ్వర్ సేవలందించారు. తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని తెలిపారు. సురక్షితంగా చికిత్స అందించిన 108 సిబ్బందిని, ఆశావర్కర్‌ను విజయలక్ష్మి పేరెంట్స్ అభినందించారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సిపిఐ శుభాకాంక్షలు



నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ : హుజూర్‌నగర్ నుంచి గెలుపొందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల సిపిఐ పార్టీ అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. గత ఐదు సంవత్సరాలుగా హుజూర్‌నగర్ నియోజకరవ్గం అభివృద్ధిలో వెనుకబడిపోయింది అని, ఈ నియోజకవర్గంలో అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, ముఖ్యంగా బీసీలు దళితులు వ్యవసాయ కార్మికులు సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారందరినీ గుర్తించి డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రం వచ్చింది మొదలుకొని వాస్తవ సాగుదారులు అయిన కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందక ఎదురుచూస్తున్నారని, వారందరికీ రైతుబంధుతో పాటు ఉచితంగా విత్తనాలు ఎరువులు అందించాలని, నిరుద్యోగులందరికీ నిరద్యోగ భృతి ఇవ్వాలని, ఉపాధి పథకంలోని కూలీలందరికీ సంవత్సరాలనికి 200 రోజుల పని కల్పించి రోజుకు 600 కూలీ వచ్చేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, రైతాంగానికి క్వింటాలకు 500 బోనసిస్తానన్న వాగ్దానం అమలుకై కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, దశల వారీగా అర్హులైన దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మీ, సిపిఐ కౌన్సిల్ సభ్యుడు అమరారపు పున్నయ్య, ముళ్ళ జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విరాళాల సేకరణ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

(మొదటిపేజీ తరువాయి)

సహాయం చేయుటకు రాష్ట్ర స్థాయిలో గౌరవ గవర్నర్ గారి ఆధ్వర్యంలో పతాక దినోత్సవ నిధిని ఏర్పాటు చేసినట్లు, జిల్లా స్థాయి లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ నిధికి సాయుధ దళాల పతాక దినోత్సవము రోజు నుండి ప్రజల వద్ద నుండి విరాళాలు సేకరించడం జరుగుతుందని అన్నారు. ఈ నిధి ద్వారా మాజీ సైనికులకు, మాజీ సైనిక వితంతువులకు వారిపైన ఆధారపడిన వారికి అనేక సంక్షేమ కార్యక్రమములకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి కార్యాలయం సిబ్బంది శివ, నర్సింహ, అంజద్, హసిం, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంగా రేవంత్ రెడ్డి, మంత్రిగా కోమటిరెడ్డి ప్రమాణ స్వీకారంతో నల్లగొండలో సంబరాలు

## క్యాంపు కార్యాలయం నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ

## బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేయడంతో నల్లగొండలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. బుధవారం కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. క్యాంపు కార్యాలయంతో పాటు క్లాక్ టవర్ సెంటర్లో పార్టీ శ్రేణులు డాన్సులు చేశారు. ఈ సందర్భంగా నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణలో కెసిఆర్ నిరంకుశ పాలన సాగించాడని విమర్శించారు. ఈ ఎన్నికల్లో దొరల పాలన నుంచి తెలంగాణకు విముక్తి లభించిందని అన్నారు. ప్రజలంతా కేసిఆర్ నిరంకుశ, నియంత పాలనను తరిమికొట్టారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకట్రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడం పట్ల ప్రజలకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు కోరుకున్న విధంగా ఇక్కడ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సకల జనులందరికీ న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. నల్లగొండ చరిత్రలో ఎన్నడు లేని విధంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డిని 54,332 వేల మెజార్టీతో గెలిపించడం హర్ష నియమన్నారు. నల్లగొండలో ఒక్క రోడ్డు వేసి మొత్తం అభివృద్ధి జరిగిందని చెప్పిన నాయకులకు ఈ ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. 20 ఏళ్ల దరిద్రం వదిలిందని మాట్లాడిన నాయకున్ని ప్రజలు ఇంటికి సాగనంపారని తెలిపారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యేకు లేదన్నారు. ఇప్పటికైనా తన అహంకారం, నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఖలీల్, సమద్, ఇబ్రహీం, కరుణాకర్ రెడ్డి, ఇంతియాజ్, జూలకంటి శ్రీనివాస్, నాయకులు నల్లగొండ అశోక్, ఇటికాల శ్రీనివాస్, వంగాల అనిల్ రెడ్డి, జూలకంటి సైదిరెడ్డి, ఇంతియాజ్ హుస్సేన్, అఫ్జల్ ఖాన్, గుండెబోయిన వెంకన్న, ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, బాబా, అనిల్, వీర బ్రహ్మానంద రెడ్డి, శ్రీకాంత్, ఎగ్గడి సుజాత, సూరెడ్డి సరస్వతి, లలిత, లింగమ్మ, పద్మ పాల్గొన్నారు.

# సిఎంఆర్ డెలివరీ పూర్తి చేసి ఎఫ్‌సిఐకి వెంటనే అప్పగించాలి

(మొదటిపేజీ తరువాయి)

చాంబర్లో పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వానాకాలం 2022-2023 సీజల్లో ఇచ్చిన ధాన్యాన్ని ఇంకా కొన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ పూర్తి చేయలేదని, వారంతా వెంటనే సీఎంఆర్ పూర్తి చేయాలని ఆయన తెలిపారు. వానాకాలం పూర్తి చేసిన మిల్లర్‌లు యాసంగి 2022-23 సి.ఎం.ఆర్ డెలివరీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లను అప్రమత్తం చేస్తూ పౌరసరఫరాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా రైస్ మిల్లర్ల వారిగా ఎన్ఫోర్స్మెంట్ టీంల ద్వారా పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వరావు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు యాదగిరి, భద్రాద్రి, వెంకటేశ్వర్లు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కృషి ఐ.టి.ఐలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

(మొదటిపేజీ తరువాయి)

కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ విద్యార్థులందరికి అభినందనలు తెలుపుతూ విద్యార్థులను మంచి విద్యతో పాటు ఉపాధితో అనుసంధానం చేయడమే ఈ తరహా ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ల ముఖ్య ఉద్దేశమని, తద్వారా వారు స్వయం ప్రతిపత్తితో కృషి ఐటిఐ కళాశాలకు, వాత్సల్య గ్రూప్‌కు, సమాజానికి పేరు ప్రకాశించేలా చేయాలన్నారు. ఈ సందర్భంగా టెక్స్ అకాడమీ నిర్వహిస్తున్న క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నందు ఉద్యోగ రంగంలో ఒక అద్భుతమైన ముందడుగు అని టెక్స్ అకాడమీ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ అన్నారు. ప్లేస్‌మెంట్ ప్రక్రియ మరియు ఎంపిక ప్రమాణాలు విద్యార్థుల జ్ఞానం, సాంకేతిక సామర్థ్యాలు మరియు పని చేయాలనే ఉత్సాహం పై ఆధారపడి ఉంటుందని చెప్పారు. ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో విద్యార్థుల ఎంపిక కోసం టెక్స్ అకాడమీ నిర్వాహకులు నరేంద్ర తదితరులు విద్యార్థులను ఇంటర్వ్యూ చేశారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు పూర్తి ఉత్సాహంతో, ఆత్మవిశ్వాసంతో సమాధానాలు చెప్పారు. క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంతింతై సీఎమై..!

## జర్నలిస్ట్ నుంచి ముఖ్యమంత్రి దాక...

## రేవంత్ రెడ్డి ప్రస్థానం గర్వించదగినది

## ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈసరపు యాదగిరి గౌడ్



గుండాల, మేజర్‌న్యూస్ : జర్నలిస్ట్ నుంచి ముఖ్యమంత్రి దాకా రేవంత్ రెడ్డి ఎదిగిన తీరు గర్వించదగినదని ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈసరపు యాదగిరి గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ మూడవ అసెంబ్లీకి రెండవ ముఖ్యమంత్రిగా తెలంగాణ కాంగ్రెస్ తొలి ముఖ్యమంత్రిగా గురువారం ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌కు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్ట్‌గా ప్రస్థానం ప్రారంభించి ఆ తరువాత అనుహ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పిటీసీగా రాజకీయాల్లోకి వచ్చి ప్రస్తుతం యావత్తు తెలంగాణ గర్వించే స్థాయికి ఎదిగిన తీరు అభనందనీయమని కొనియాడారు. ఆయన ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధి పథంలో పరుగులు పెట్టాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# నూతన మున్సిపల్ కమీషన్‌ను కలసిన జగిని టెక్స్‌టైల్స్ వెంకన్న

అర్బన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణ మున్సిపల్ కమీషనర్‌గా కే.వెంకటేశ్వర్లు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జగిని టెక్స్‌టైల్స్ అధినేత వెంకన్న, చేనేత శాలువాతో సత్కరించి, పూల మొక్క అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి ఇంకా ఎక్కువ చేయలని అందరి మన్ననలు పొందాలని అన్నారు.

# గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలి





గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : ఈ నెల 12 నుండి చేపట్టనున్న గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా గామీణ సేవక్, నేషనల్ యూనియన్ పోస్టల్ ఎంప్లాయిస్ జీడిఎస్ సిజెసిఎ సూర్యాపేట కన్వీనర్ జి.నాగరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉపతపాల కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమ్మె సన్నాక సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం, పోస్టల్ శాఖ గ్రామీణ తపాల ఉద్యోగులను పర్మినెంట్ చేయకుండా పని భారాన్ని పెంచి ఇబ్బందులకు గురి చేస్తుందని కమలేష్ చంద్ర కమిటీలో ఉన్న సానుకూల సిఫారసులతో పాటు 8 గంటల పని దినాలు కల్పించాలని పెన్షన్, అని రకాల సౌకర్యాలు అందించాలని, సీనియర్ ఉద్యోగులకు 12,24,36 ఇంక్రిమెంట్ అందించాలని గ్రాడ్యుటి, గ్రూప్ ఇన్సూరెన్స్లను ఐదు లక్షలకు పెంచాలని 180 రోజుల సెలవు దినాలను, నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరువదిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీపీఎం, ఎబిపిఎంలు చంద్రయ్య, బలరాం, రాము, రాంబాబు, శ్రీయాంక, అంజయ్య, పుల్లయ్య, భాష, శ్రీను, వనజ, ప్రవీణ్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# తపాలా ఉద్యోగుల సమ్మె పోస్టర్ను ఆవిష్కరణ

నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల టౌన్ డిసెంబర్ 7 ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్‌ల పిలుపు మేరకు ఈనెల 12 నుండి గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మెను జయప్రదం చేయాలని గురువారం నేరేడుచర్ల పోస్ట్ ఆఫీస్‌లో సమ్మె పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామీణ తపాలా ఉద్యోగుల సూర్యాపేట డివిజన్ కన్వీనర్ జి. నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులకు 8 గంటల పని పెన్షన్‌తో సహా ఈన్ని ప్రయోజనాలు మంజూరు చేయాలని సీనియర్ ఉద్యోగులకు 12,24,36 సంవత్సరాల సర్వీసు అదనపు ఇంక్రిమెంట్ మంజూరు చేసి ఆర్థిక ఉన్నత కల్పించాలని గ్రూస్ ఇన్సూరెన్స్ ఆరు లక్షలకు గ్రాట్యూటీ అయిదు లక్షలకు పెంచాలని కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని టార్గెట్ మేళాల వేధింపులను నిలిపివేయాలని తదితర సమస్యల పరిష్కారం కోసం సమ్మెను చే పట్టినట్లు తెలిపారు. ఈ సమ్మెలో గ్రామీణ తపాలా ఉద్యోగులందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిపిఎంలు రామ నరసయ్య, రమేష్, జ్యోతి, మర్రి చెన్నయ్య, పుల్లయ్య, నారాయణ, అశ్విని, ఉష, సునీత, శివ తదితరులు పాల్గొన్నారు.

# మౌన యుద్ధం మనిషి మిన్న

తిప్పర్తి, మేజర్‌న్యూస్ : మనిషికన్నా మనిషి మాటకున్న విలువ మిన్న మనుషుల మధ్య మాటలకున్న విలువ మరీ మిన్న మనుషుల మధ్య మాట కరువైనపుడు శ్మశాన నిశ్శబ్దం రాజ్యమేలుతుందిపభ్రుత్వానికీ ప్రజలకూ మధ్య మాట కరువైనవుడు రాజ్యమే ఒక శ్మశానాన్ని తలపిస్తుంది- అవును! ఇప్పుడు కాశ్మీర్‌లో అదే జరుగుతోంది. ఉగ్రవాదానికి-కేంద్రానికి మధ్య అంటూ మొదలైన యుద్ధం ఇప్పుడు కేంద్ర పాలక పార్టీకి - కాశ్మీర్‌లోని ప్రజాస్వామ్య పార్టీలకూ మధ్య కేంద్రీకృా ఎతమైంది. ఫలితంగా కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ముగ్గురూ చెరసాలలో మగ్గుతున్నారు. భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగుని విపరీతమిది. తలచుకుంటేనే వొళ్లంతా జలదరించే అనూహ్యామైన అప్రజాస్వామిక పరిణామమిది. మరీ ముఖ్యంగా భారతదేశ జాతీయజెండా కాశ్మీర్‌లో సగర్వంగా ఎగిరేందుకు జీవితాంతం చావుకు ఎదురీది శ్రమించిన 81ఏండ్ల కురువృాఎద్ధుడు, మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లాను అరెస్టు చేయడం. ఫరూఖ్ అబ్దుల్లా విషయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పరమ దుర్మార్గమైనది. ఆర్టికల్ 370ని రద్దు చేసిన ఆగస్టు 5 నుంచే ఫరూఖ్‌ను గృాహనిర్బంధంలో ఉంచారు. ఆగస్టు 6న కేంద్ర హౌం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రసంగిస్తూ ఫరూఖ్‌ను అరెస్టు చేయడం కానీ, నిర్బంధంలోకి తీసుకోవడం కానీ జరగలేదని నిస్సిగ్గుగా పచ్చి అబద్ధమాడారు. దీంతో తమిళనాడుకు చెందిన ఎండీఎంకే నేత వైగో ఫరూఖ్ ఎక్కడున్నారో చెప్పాలంటూ సుప్రీం కోర్టులో హెబియస్ కార్పస్ పిటీషన్ దాఖలు చేయడంతో ఆయనను అరెస్టు చేసినట్టు ప్రకటించారు.

సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే తరిగామితో సహా కాంగ్రెస్, నేషనల్ కాంగ్రెస్, పీవుల్స్‌డెమోక్రటిక్ ఫ్రంట్.. పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములైన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలంతా ఇప్పుడు నిర్బంధంలో మగ్గుతున్నారు. ఇన్నాళ్ళూ కాశ్మీర్ ప్రజల గొంతుకగా ఉన్నవారు, వేర్పాటువాదుల నుంచి పొంచి ఉన్న ముప్పుకు బెదరకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వాళ్ళంతా జైళ్ళల్లో మగ్గుతున్నప్పుడు ఇక అక్కడ రాజకీయ ప్రక్రియకు తావెక్కడిది? దశాబ్దాలుగా రగులుతూ ఉన్న కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు వీలెక్కడిది? అంటే, కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించేందుకు సిద్ధంగా లేదని మనకు అర్థమవుతున్న అంశం. మరి, రాజకీయ ప్రక్రియకు పూర్తిగా తలుపులు మూసేసిన కేంద్రం ఇప్పుడు అక్కడ ఏమి చేయబోతోంది? మాటలకు (చర్చలకు) మార్గం మూసేసిన తరువాత ఏమి జరుగుతుంది? మరింతగా నిర్బంధం పెరుగుతుంది. మరిన్ని వేలమందిని జైళ్ళల్లో కుక్కేస్తారు. కాశ్మీర్‌లో జైళ్ళు చాలకపోతే దేశంలోని జైళ్ళన్నిటికీ కాశ్మీరీయులను తరలిస్తారు. నిజానికి ఇప్పటికే ఆ తరలింపు మొదలయ్యింది. ఇంటికొక్కరు, ఆ ఇంటిని పోషించాల్సిన అవసరం, శక్తి ఉన్నవాళ్ళు ఇంటికి దూరమైన తరువాత ఆ కుటుంబం, కుటుంబానికి దూరమై జైలులో ఉన్న వ్యక్తి డీలా పడిపోతాడనీ, తీవ్ర నిరాశలో, నైరాశ్యంలో కూరుకు పోతారనీ, ఎంత ప్రతిఘటించినా వ్యర్థం, అత్యంత బలమైన రాజ్యంతో ఢకోని తాము అనుకున్నది సాధించడం అసాధ్యమన్న నిర్ణయానికి వచ్చి సర్కారుతో రాజీ పడతారనీ, ఉన్న దాంతో సర్దుకుపోవడం అలవర్చుకుని అణగిమణగి పడిఉంటారనీ.. కేంద్రంలోని కాషాయ ప్రభుత్వం భావిస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే కేంద్రంలోని బీజేపీ సర్కార్ కాశ్మీర్ ప్రజలపై మానసిక యుద్ధం చేస్తున్నదిప్పుడు. చుట్టూ నిశ్శబ్దాన్ని నింపి, నిశ్శబ్దంలో జనాన్ని నింపి, ఆ మాటలు లేని మౌన జీవితంతో జనం విసిగివేసారిపోయేలా చేసి లొంగదీసుకోవాలని చూస్తోంది.

కాశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పూర్తిగా సమర్థనీయమని సాక్షాత్తూ సుప్రీంకోర్టు ప్రకటించిన తరువాత ఇక ప్రజలకు ప్రత్యామ్నాయం ఎక్కడిది? తమకు జరుగుతున్న అన్యాయాన్ని, తమపై జరుగుతున్న దౌర్జన్యాన్ని జనం ఎక్కడికెళ్లి విన్నవించుకోవాలి? తమకు న్యాయం జరిగేలా చూడాలని ఎవరిని వేడుకోవాలి? అలా విన్నవించుకునే, వేడుకునే అవకాశం లేకుండా చేయడమే నరేంద్ర మోడీ సర్కారు ఎత్తుగడ. ప్రత్యామ్నాయం కోల్పోయిన జనం అనివార్యంగా తాము చెప్పినట్టు వింటారని, తమ కాళ్ల చెంత పడి ఉంటారనీ కమలనాథుల నమ్మకం.

నిజమే! లోపల రగులుతున్న అగ్నిపర్వతం కూడా బద్ధలయ్యే వరకూ పైకి ప్రశాంతంగానే కనిపిస్తుంది. అంతమాత్రాన అది బద్దలయ్యేవరకు తనలోపల ఉన్న గుణాన్ని కోల్పోయినట్టు కాదు. ప్రజలూ అంతే. జీవితం తమలో రగిలించిన తిరుగుబాటు తత్వాన్ని ఆశయం సిద్ధించేంత వరకూ అస్సలు కోల్పోరు. ప్రతికూల పరిస్థితుల ప్రభావంతో లోలోన అణచుకుంటారు. అదనుచూసి అగ్నిపర్వతమై బద్ధలవుతారు.

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ : యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు. అందుకని ఇప్పటికిప్పుడే ప్రభుత్వాన్ని అనుమానించలేం. కానీ ఆ వైపు సర్కారు నుంచి ఆచరణాత్మక అడుగులు అవసరం. ఈ ప్రకటనలకు మూడ్రోజుల ముందూ తర్వాతా కేంద్రం తన పని తాను చేసుకుపోతూనే ఉన్నది. 'సేవ్ నల్లమల' పేరుతో బయటా, సోషల్‌మీడియా వేదికగానూ వ్యక్తమవుతున్న నిరసనలను ఖాతరు చేయడం లేదు. అందుకు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు(అటవీ, పర్యావరణ, మైనింగ్) అవసరమైన సాయం చేస్తూనే ఉన్నాయి. సమస్య రాష్ట్రమంతా రగులుతున్న ఈ దశలో ముఖ్యమంత్రికి తెలియకుండా ఈ పని జరుగుతున్నదనుకోలేం. ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన రోజు కూడా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) బృాఎందం అధికారులు నాగర్‌కర్నూల్ సందర్శించారు. స్వయంగా యూసీఐఎల్ లోగోతో ఉన్న వాహనంలోనే ఢిల్లీ నుంచి అధికారులు ఇక్కడ కాలుమోపారు. అటకాయించి నిలదీసిన ఆందోళనకారులకు, ప్రశ్నించిన మీడియాకు మాత్రం మొక్కలు, తొక్కలకోసమొచ్చామని బుకాయించారు. ఆయుర్వేద మందుల తయారీకవసరమయ్యే మొక్కల పరిశీలన, పరిశోధనలు చేస్తున్నట్టు నమ్మబలికారు. ఆ మరుసటి రోజు కూడా ఈ ప్రాంతంలో కేంద్రానికి చెందిన ఓ హెలికాప్టర్ ఏరియల్ సర్వే చేసిందని స్థానికులు చెబుతున్నారు. వెయ్యిమీటర్ల లోతులో వేసిన బోర్ల నుంచి నీళ్లూ మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. భూ సేకరణకు రహస్య సర్వేలు కొనసాగుతూనే ఉన్నాయి.

కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, ఏకపక్షంగా పోతున్నదని ఐదేండ్ల పాలనలో అర్థమైంది. రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. కార్పొరేట్ అనుకూల విధానాలను మరింత వేగంగా అమలు చేసింది. ఫలితంగానే దేశ ప్రజలు నేడు మాంద్యంలోకి నెట్టబడ్డారు. తాజాగా యురేనియం తవ్వకాలూ వారి ప్రయోజనాల కోసమేనని ప్రజలూ రాష్ట్ర ప్రభుత్వమూ గ్రహించాలి. భూమి లోపల ఉన్న ఈ అణుధార్మిక పదార్థం ఓసారి బయటకొస్తే సంభవించే ముప్పును ఎవ్వరూ ఆపలేరు. యురేనియం అనుభవాలను ప్రత్యక్షంగా చవిచూసిన ధనిక దేశాలు వాటి తవ్వకాల నుంచి క్రమంగా తప్పుకుంటున్నాయి. అగ్రరాజ్యం అమెరికా కూడా 1982 తర్వాత ఈ తవ్వకాలను దాదావు నిలిపేసింది. తవ్వకాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో పెద్దఎత్తున ఉద్యమాలూ సాగాయి. ఈ నేపథ్యంలో ధనిక దేశాలు యురేనియంతో నడుస్తున్న అణువిద్యుత్ కేంద్రాలను మూసేశాయి. అభివృాఎద్ధి చెందుతున్న దేశాల్లో దాని వినియోగం పెంచడం ద్వారా తమ అవసరాలు తీర్చుకోవాలని భావిస్తున్నారు. బహుళజాతి సంస్థలు, బడాకార్పొరేట్ల సేవలో తరిస్తున్న మన పాలకులు అందుకు జీ హుజూర్ అంటున్నారు. మన ప్రజలను బలిపశువులను చేసి మరీ దేశ ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నారు. ఇందులో మోడీ ముందున్నారు. ఆ విధానాల దుష్ఫలితాలు మనం అనుభవిస్తూనే ఉన్నాం. కేంద్రం నియంత పాలనకు బోలెడు సాక్ష్యాలు మన కండ్లముందే ఉన్నాయి. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేసిన తీరు దేశ ప్రజలకు తెలుసు. ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని చెబుతూనే వేలాదిమంది సాయుధులతో ప్రజా తిరుగుబాట్లను అణిచింది. ప్రజాస్వామ్య దేశంలో సైనికపాలన సాగిస్తున్నది. ఈ ఉదంతాలు దేన్ని తెలియజేస్తున్నాయి?

రేవు నల్లమల కేంద్రంగా సాగుతున్న యురేనియం తవ్వకాల కోసమూ ఈ చర్యలకు పోదని అనుకోలేం. కాబట్టి ప్రజలూ ప్రభుత్వం అప్రమత్తం కావాలి. ఇన్నాళ్లూ బీజేపీతో ఏ బంధం కొనసాగినా ఈ విపత్కర స్థితిలో మాత్రం తమను గెలిపించిన ప్రజలు, రాష్ట్ర ప్రయోజనాలే ప్రాధాన్యం కావాలి. కేవలం ప్రకటనలతో కేంద్రం లొంగదు. ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని అనుమతులూ రద్దు చేయాలి. వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. సమస్య కేవలం చెంచులదో, నల్లమలవాసులదో మాత్రమే కాదు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని 9కోట్ల మంది ప్రజల జీవన్మరణ సమస్య. రాష్ట్రం కేంద్ర సర్కారును ప్రత్యక్షంగా ఢకోనాలి. సుప్రీంకోర్టు తీర్పుతో 2013లో ఒడిస్సాలో 'వేదాంత' చేపట్టిన బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమానికి అక్కడి సర్కారు దిగొచ్చింది. స్వయంగా ప్రజాభిప్రాయసేకరణ జరిపింది. ఇందుకు కేసీఆర్ ప్రభుత్వమూ స్వయంగా వూనుకోవాలి. తన మాటకు కట్టుబడాలి. ఏ అనుమానాలకూ తావీయకుండా నిజాయితీ చాటుకోవాలి. అంతిమంగా ప్రజా ఉద్యమాలే పరిష్కారం.

# జీఎస్టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ : జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలుపుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిటైల్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలుపులు తెరిచారు.

# టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమం నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి ఆకునూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో బడుగు బలహీన దళిత వర్గాల అభ్యున్నతి కోసం అనేక నిబంధనలు పొందుపరచడం జరిగింది. దాని ఆధారంగానే బడుగు బలహీన దళిత వర్గాలు అనేక రంగాల్లో అభివృద్ధి చెందడం జరిగింది. తెలుగుదేశం పార్టీ ఏర్పడ్డ నాటి నుండి ఆనాడు ఎన్టీ రామారావు బడుగు బలహీన దళిత వర్గాల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. తదనంతరం చంద్రబాబు నాయుడు కూడా ఎన్టీఆర్ బాటలోనే ఆ వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషిని బడుగు బలహీన దళిత వర్గాలు చిరస్మరణీయంగా గుర్తుంచుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉన్నది. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తేలు రవి, ఇస్తారి, నాగరాజు, పెరికే యాదయ్య, సన్నీ, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ సిద్ధంగా ద్వార గుమ్మం ప్రతిష్ట

నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్ః నేరేడుచర్ల సుమారు రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న శ్రీ కోదండ రామాలయంలో గురువారం సంప్రదాయ సిద్ధంగా ద్వారగుమ్మ ప్రతిష్ట ను నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో రాచకొండ రామచంద్రరావు సోదరులు కుటుంబ సభ్యులు 18 గుంటల స్థలాని విరాళంగా ఇవ్వగా దాతల సహకారంతో విరాళాలు సేకరించి కోదండ రామాలయ నిర్మాణాన్ని చేపట్టారు. ఆలయ నిర్మాణంలో భాగంగా నేడు వేద పండితులచే వేద మంత్రాలతో ద్వార గుమ్మ ప్రతిష్టను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్ రెడ్డి, కౌన్సిలర్ తాళ్లూరి సాయి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పాల్వాయి రమేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్, స్థానిక ప్రముఖులు పులిజాల వెంకటరమణారావు, చింతకుంట్ల శ్రీను, మెట్టు వేణుగోపాల్ రెడ్డి, కొణతం సీతారాం రెడ్డి, బట్టు మధు, కాలం సైదులు, రాసంశెట్టి రాంబాబు, ధనమూర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన భగత్ సింగ్ యూత్ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతుల మహేష్ గౌడ్ వివాహ మహోత్సవానికి గురువారం ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కృష్ణయ్య, లింగాల వెంకన్న, అనంతుల మహేష్,దేవరకొండ మహేష్, సాయి, అంజి, శ్రీనాథ్, మల్లేష్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి కోమటిరెడ్డి బ్రదర్స్, ఎమ్మెల్యే వేముల వీరేశం గెలుపు కోసం

# మొక్కులు చెల్లించిన యువజన కాంగ్రెస్ నాయకులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని నిధానపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాలని, మంత్రి కోమటి రెడ్డి బ్రదర్స్, వేముల వీరేశం గెలుపు పొందగానే ముందు అనుకున్న విధంగానే చేర్వుగట్టు రామలింగేశ్వర స్వామి వారి సన్నిధికి నడుచుకుంటూ వచ్చి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రాచకొండ యాదగిరి, సాయి రెడ్డి పాల్గొన్నారు.

# హుండీ లెక్కింపులో పాల్గొన్న సిబ్బంది

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం గురువారం శ్రీయాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి 28 రోజుల హుండీ ఆదాయం రూ:-2,38,46,282, బంగారము 90 గ్రాములు, మిశ్రమవెండి 3.740 గ్రాములు, విదేశీ రూపాయలు అమెరికా - 748 డాలర్లు యూఏఈ - 670, దిరామ్స్, ఆస్ట్రేలియా -40 డాలర్స్, కెనడా -150 సింగపూర్ - 80 ఇంగ్లాండ్ - 100, సౌదీ అరేబియా -21 శ్రీలంక -200, యూరోప్ -25 కెన్యా - 50 ఒమన్ - 200, మలేసియా - 1012 నేపాల్ -10 కత్తర్ -1, ఉక్రెయిన్ -2 థాయిలాండ్ - 240 దేవస్థానానికి ఆదాయం సమకూరిందని ఆలయ ఈవో గీత తెలిపారు.



# ఆలయంలో విశేష పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్రయుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవ మూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ప్రధానాలయంలో సుదర్శన నారసింహ హోమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారంవివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 20,77,049.

# పరలోక రాజ్యంలోకి ప్రవేశించాలంటే ఏసు బోధనలే శరణ్యం

### బాప్టిస్ట్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

### పాస్టర్ రెవరెండ్ డాక్టర్ వి ఏసయ్య








కోదాడ, మేజర్‌న్యూస్ : భగవంతుడైన ఏసు చెప్పిన బోధనలు ఆచరించినప్పుడే మానవుడు చావు పుట్టుకల నుంచి విముక్తుడై పరలోక రాజ్యంలోకి ప్రవేశించగలుగుతాడని పాస్టర్ రెవరెండ్ డాక్టర్ వి ఏసయ్య అన్నారు. నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు సువార్త బైబిల్‌లోని మత్తై, మార్క్, లూకా, యోహాన్ పాఠాలు చదివి నిత్యజీవాన్ని పొందాలని కోరారు. క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వంటెపాక జానకి ఏసయ్య, బొల్లికొండ కోటయ్య, జగ్గు నాయక్, జాన్, మోజెస్, జ్యోతి, విజయానంద్, మోనిక, సారా, భాగ్యశ్రీ, ద్రాక్షవల్లి, శ్యాంబాబు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ





హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా లక్ష్మి నరసింహ స్వామీగార్డెన్స్ నందు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ సోదరుడి కుమార్తె యశస్వినీ - సతీష్ కుమార్‌ల నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి, నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య,తిరుమలగిరి(సాగర్)యం.పి.పి భగవాన్ నాయక్, పెద్దవూర యం.పి.పి చెన్ను అనురాధ సుందర్ రెడ్డి,పెద్ద వూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, హాలీయా బి.ఆర్.యస్ పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హాలీం, అంజాద్ ఖాన్,సి.కె యూత్ అధ్యక్షులు బండి రమేష్, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు మద్ది మడుగు మార్క్,మూడవ వార్డ్ బి.ఆర్.యస్ అధ్యక్షులు రావులపాటి ఎల్లయ్య, సి.కె యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌కి నివాళులు అర్పించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా పట్టణం అనుముల గ్రామ మాజీ సర్పంచ్ జటావత్ స్వామి నాయక్ అకస్మాత్తుగా మరణించడం జరిగింది. పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి జటావత్ స్వామి నాయక్ మృతి పట్ల శాసన మండలి సభ్యులు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్ )మండల ఎంపీపీ భగవాన్ నాయక్, జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ ఫోరం అధ్యక్షులు వర్ర వెంకట్ రెడ్డి, నందికొండ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు రమావత్ మంగ్త నాయక్, రమావత్ మోహన్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, సి.కె యూత్ అధ్యక్షులు బండి రమేష్, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు మద్ది మడుగు మార్క్, మూడవ వార్డ్ అధ్యక్షుడు రావుల పాటి ఎల్లయ్య,సి.కె యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కోమటిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్

### తీగల కరుణ శ్రీ గిరిధర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రిగా నియమితులైన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు వివిధ శాఖల మంత్రులు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండల కేంద్రంలో బాణాసంచాలు కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, నాయకులు కట్ట మల్లారెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, జటంగి గణేష్ యాదవ్, దరిపెల్లి వీరన్న, లింగాల రామచంద్రయ్య, సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, బొడ్డుపల్లి అంజయ్య, ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్, రాజ బహుదూర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

### శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : సీతా రామచంద్రస్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని మాచారం గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ 16 రోజుల పండుగ వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులు ఇబ్బందికరమైనప్పటికీ రాబోయే కాలం అంతా మంచే జరుగుతుందన్న ఆశావాద దృక్పథం అలవడుతుంది. దాంతో, చేసే పనిపై శ్రద్ధ మరింత పెరుగుతుంది. ఆధ్యాత్మిక చింతనకు వయసుతో మతంతో సంబంధం లేదన్నారు. ఏ వయసువారైనా ఏ మతం వారైనా నిక్షేపంగా వారి ఆచారాలకు అనుగుణంగా దైవధ్యానాన్ని చేసుకోవచ్చు అన్నారు. దైవ ధ్యానంలో మానసిక ప్రశాంతతను పొందవచ్చని అన్నారు. అంతేగాని, ఆధ్యాత్మిక చింతనని కేవలం వృద్ధులకు పరిమితం చేయకూడదన్నారు. సాధారణంగా వయసైపోయిన కారణంగా చుట్టుముట్టే అనారోగ్య సమస్యల నుంచి విముక్తి కోసం ఆధ్యాత్మిక చింతనను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటారన్నారు. చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మిక చింతనను దైనందిన జీవితంలో భాగముగా చేసుకోవడం వలన ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్, సర్పంచ్‌లు బోల్లక సైదమ్మ బొబ్బయ్య, బిట్టు నాగేశ్వరరావు, చీదేళ్ళ ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ రాజ్యం రావడంతో కాంగ్రెస్ శ్రేణుల హర్షం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. గురువారము రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తదనంతరము భూధాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, మాజీ వార్డు మెంబర్ మెరుగు ఎతినందం, అంకం పాండు, గోలి యాదగిరి, సీత సత్యనారాయణ, వేముల ఆనంద్, కూరపాటి బాబు, ఆటిపాముల నాగేష్, రుద్ర సూర ప్రకాష్, గుద్దేటి నరసింహ, దామోదర్ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలాధారణ స్వాములకు అన్నదానం

### అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు దాత కోట్ల లక్ష్మీ జగదీష్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప దేవాలయ సముదాయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన భక్తులకు అన్నదాన దాత కోట్ల లక్ష్మీ జగదీష్ గురువారం సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ధీనికి ముందు ఆలయంలో పూజా కార్యక్రమాలను గురు స్వామి సమక్షంలో పూజలు నిర్వహించారు. అయ్యప్ప దీక్ష స్వాములకు అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాత కోట్ల లక్ష్మీ జగదీష్ దంపతులను అయ్యప్ప దీక్ష గురు స్వామి చిట్టెడు ప్రభాకర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్ష స్వాములు సత్తయ్య గురుస్వామి, లింగము స్వామి, గణేష్ స్వామి, కృష్ణ స్వామి, సైదులు స్వామి, కుమారు స్వామి తదితర స్వాములు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశం గెలుపు కోసం కృషి చేసిన వారికి కృతజ్ఞతలు

### గుండాల సతీష్ గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుండాల సతీష్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుతల రేవంత్ రెడ్డికి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు గుండాల సతీష్ గౌడ్ అభినందనలు తెలిపారు.